# అపురూపసుందరి

"ఇదేనా గ్రామం: ఇదేనా గ్రామం." అని అనుకుంటూ వచ్చిన శ్రీమన్నారాయణసింగు "ఇదేనా గ్రామం? ఇదేనా గ్రామం?" అని ప్రతీ గ్రామాన్ని అపహాస్యంగా అడుగుతూ, ఒకచోట "స్టాండ్" దగ్గర "బస్సు" దిగాడు. అక్కడ దిగీదిగడంలో అతనికి ఒక బండిగాని, ఒక వాహనంగాని, దొరకలేదు. 'బస్సు' రంయిని కొండల్లోకి కనబడే రోడ్డంట మాయమైంది. అతడు అక్కడ, తానుండినచోట కొంచెము పరిభ్రమించినవాడై, చుట్టూ చూడసాగేడు. అదంతా, అతుకుల బొంతలాగుంటే, ఒకానొక తాత్కాలిక స్థలముగా కనుపించెను. అయితే ప్రపంచమంత తాత్కాలికం కాదాయని అతను ఒక విధముగా తర్కవాదములో పడి, కొంతు నిముషములో, అగీ జగత్తేనని ఒకానొక సిద్ధాంతానకు వచ్చెను.

ఒక వంక, సినీమా నటుల యొక్క బొమ్మలను తోరణాలగా కట్టి కనుపింపజేస్తూ, కొనువారి నాకర్షించుకొల్లి - సోడా దుకాణాలనుజూచినాడు. వేరొకవంక ఒక మిఠాయి పకోడీ ఇటువంటి తినుబండారములమ్మే దుకాణములను చూచినాడు. మరియొక వంక పప్పుగుచ్ఛ పరిజనంతో సహా కొనవచ్చే "కాఫీహోటల్" చూచినాడు. అన్నింటినీమించి, తనను పిలుస్తూవుండా అన్నట్టు గణగణమంటూ గంటలు మ్రోగించే అద్దెసైకిళ్ల ఆవరణాన్ని కనుగొన్నాడు. కొందఱాడవాళ్ళు తెలుపుకు పల్లి నీళ్ళు తెస్తూవుంటే కొందఱుపోమరి నాగవాంగ్రు సిల్కులాల్చీలతో, గ్లాస్కో మల్లు పంచెలతో కనబడజొచ్చారు. కటుంబం కనులను చూచినప్పుడు తొల్త గ్రామ మనాలని అతనికి తోచినా ఆ యొక్క సుతరాం గ్రామంలా కనపడక తుదకు "ఏ యూరిది?" అని ఎవరిని అడగకుండానే అంగనించి ఇటు, ఇటునించి అటు, పర్యటనం గావించాడు. పేరడిగి నవ్వులపాలవుతానేమోనని అతగాడి సంకోచం.

సాయంకాలం ఆరు గంటలైంది. దిగు ఆకాశము పడమటితట్టు బంగారపు ములామా చేసినట్లుగా వుండి నీడలు చూపించని ఏకకాంతి గొల్పుతూంది. చెట్లు తమంత తామే ఆ వెలుగు ముందు నలుపు తెక్కపోయినట్లు కనబడ్డాయి. ఒక పుంతరు దారితీసి ఇసుకమార్గము దుమ్మురేగుతూ కొనవచ్చింది. మరీ నల్లగా కనబడే చెట్ల సందునే మరీ నల్లగా ఒక లారీ ఆలా పడమటి కాంతిలోనికి వెళ్ళిపోతూ వున్నట్టుగా తోస్తూ, లోని రాళ్లను, రాళ్ళమీద కూర్చున్న కూలీజనుల్ని అందర్నీ అన్నీ అన్ని సిలూటిరేఖలుగా మార్చివేసింది.

నాడు సూర్యుడు క్రుంకే లయస్థితి ఎందుకు చూడలేకపోతినా అని, ఏదో తప్పిపోయిన దృష్టి కలవానిలా శ్రీమన్నారాయణసింగు అయిపోయాడు కాని తొల్త, ఫిదప వెలుతురుముందు కొనవచ్చిన సిలూటీ ఛాయలు, జీవించియున్న మనుష్యులయొక్కయు, జీవించియున్న చెట్లయొక్కయు చైతన్యముగా సాక్షాత్కరించడంవల్ల, నిజమైన పల్లెటి గ్రామమేదో అటువైపు ఉన్నదని ఒక నమ్మకము గొన్నాడు. ఆ నమ్మకముతో రోడ్డుమీద కనిపించిన ఒక మనిషిని అడిగాడు "ఆ లారీ వెడుతూన్నది గ్రామానికిదారా?"అని.

ఆ మనిషి "అవునండీ! లారీ కాబట్టి చీకటి పడకుండా చేరుకోగలదు. మీరు నడకమీద పోయేవారు ఎలా చేరుకోగలరు? ఈ రాత్రికి ఇక్కడెక్కడైనా విశ్రమించి మళ్లీ తెల్లవారి వెళ్లడ ముత్తమము." అన్నాడు. "విశ్రాంతి?—రోడ్డుమీదున్న ఇళ్ళల్లో బసచేసి పొందే విశ్రాంతి ఎంత? ఎక్కడ?-" అని అనుకొన్నవాడై శ్రీమన్నారాయణసింగు ప్రక్కకు చూచాడు. ఒక కిరాణాకొట్టు కనబడింది. ఆకొట్టుమీద ఒక కోమటక్క కూర్చొని సరుకులు అమ్ముతూవుంది. ఆ అమ్మ అక్కడ కానుపించిన జనులందరికన్నా స్థావరతరంగా కనిపించింది. ఆమె నడిగితే కొంతవఱకు నిజమైన సమాచారము దొఱకగలదని ఆశించాడు.

అతగాని ఆ ఆశలో పొరకులు వేసుకో దగ్గ ప్రశ్న ఒకటికూడా ఉంది. ఎందుకో నారాయణసింగు "ఆ ప్రక్కనొక గ్రామము వుందా?" అని అడుగుతూ వున్నాడు? ఎందుకు ఆ గ్రామం చేరుకోడానికి అతగాడు తహతహపడుతున్నాడు? ఇంతకూ గ్రామం పేరు ఏమి? అక్కడతగానికి బంధువులున్నారా? మిత్రులున్నారా? ఎవరూ లేకుండానే ఏమీ కాకుండానే ఊరకే పిచ్చివానిలా, లేకపోతే కర్మననుసరించి అలా పోవాలనుకొంటూ వున్నాడా చీకట్లో పడి?

శ్రీమన్నారాయణసింగు కోమటక్క కిరాణాకొట్టువద్దకు వెళ్లేటప్పటికి, అక్కడికిఒక చిన్నపిల్ల ఎనిమిది తొమ్మిదేళ్లది, సరిగా వొంటినిండా పరికిణీ గాని పైగోక్కు గాని లేకుండానే నిరుపేదల పిల్లలా కనిపించేది కని "అమ్మా! మా అమ్మ ఒక కాని పసుపు ఒక కానీ మినపపప్పు, తెమ్మనమంది. ఇదిగో డబ్బులు!" అని ఇచ్చింది. కోమటక్క కొండెక్కినంత సంతోషంగా ఆ రెండు డబ్బులు పుచ్చుకుని, "దీపం పెట్టాక నీదే బోణీ" అని రెండు సరుకులు రెండు చిన్న చిన్న పొట్లాలుగా కట్టి యిచ్చివేస్తూ "పిల్లా! ఇంత చీకటి పడ్డాక వచ్చావు! నీకు భయం వేయదు తిరుగ వెళ్ళ[illegible]?" అని అడిగింది. "నీ దీపం కనిపిస్తూన్నంతసేపూ నాకేం భయం? రఘుపతి రాఘవ రాజారాం! పతితపావన సీతారాం!" అని తొల్త లారీ వెళ్లిన పుంతమార్గాన్ని పరుగుచ్చుకుంది. పిల్ల కాదు! లేడిపిల్ల!

శ్రీమన్నారాయణసింగు మరి ఎవర్నీ ఏమీ అడుగకుండా, ఆ పిల్ల నిర్గమించే మార్గాన్నే తానున్నూ నడువసాగాడు, భయం లేకుండా చీకట్లో సింహంలా! పిల్ల పరుగు ఇతగాడి నడక సమానమా అన్నట్టున్నాయి.

రోడ్డుమీదను నడిచే బైసికిళ్ల గంటలు, నిలబడ్డ రహదారి జనం కబుర్లు, మరేన్నీ బంయిని కూసి రంయిని విడిచే బస్సులు, కార్లు, ఒక లేమిటి, ఎన్ని నాగరికపు జంత్ర తంత్రయుక్తములైన వాహనాలు

# ఆత్మ ప్రబోధము



"ఇదివరలో నాపేరెఱుగవు. ఇప్పుడు చెప్తాను. జ్ఞాపకం వుంచుకో అపురూప సుందరి..."

ప్రజలతో పోతూవున్నా, అటువైపు అతగాడు చూడలేదు.

"అదేదో వూరుంది అని అనుకొంటూ వున్నాడులాగుంది ఈ పురుషుడు!" "ఉన్నా ఈ అర్థరాత్రి ఆతిథ్య మెవ్వరిస్తారు?" "మనకే తెలియని దారి ఇతగాడికెలా తెలిసేని?" అని వివిధరీతులగా, వివేకపరులమని తమకు తామెంచుకునే వారంతా, అతని తెన్నుసే వేళాకోళంగా చెప్పుకోసాగారు.

నిజంగా ఏ పటంమీద గాని ఆ మార్గం ఆ స్థలం గుర్తించబడియుండదు. ఆ లారీకి ఆ జనానికే తెలుసు ఆ గమ్యస్థానం.

ఆ స్థలముయొక్క గోప్యం అంతా ఇక్కడ వుంది. కూలీలందరూ కలిసి ఒక గుడి ఒక మారు మూల తాము చక్కగా కట్టి దానికి చుట్టూ వీధులు దీర్చి ఒక ఊరు నిర్మాణము చేయాలి అని సంకల్పించుకొన్నారు. అయితే ఒక దేవాలయం నిర్మించే ముందు దేవుడు తెలవకుండా వున్నన్నాళ్ళూ దురాక్రమణ నేరమని సర్కారువారు తోసి త్రవ్వి పారవేయడానికి జంకరు. దేవుడు తెలిసాకా ఆ గుడిని పడగొట్టడాని కుద్యోగస్థులు జంకుతారు. అంచేత సర్వసాధారణంగా తొలుత దేవుడు వెలిసిన తరువాతనే, అందు విషయమై కొంత ప్రచారం జరిపి, మరీగుడి కట్ట ప్రారంభిస్తారు. ఇక్కడ కూలీల ఎత్తుగడ అదికాదు. కడుతూవుంటే దేవుడు వెలవకపోతాడా అనేవారి యిది. అది కొంత భక్తిచేత కొంతభయంచేత కలిగిందైయుండవచ్చు. ఆ కారణంగా ఒక నిగూఢమైన స్థలం ఎన్నుకున్నారు. మరి నిర్మాణం

రేకపల్లి సోమప్పకవి విశాఖమండలములో తునివద్ద నున్న సత్యవరము జమీందారుల ఆస్థానకవి. అడిదము సూరకవికి ప్రతిస్పర్ధి.

"అప్పా ! రేకపలీసో
మప్పా ! విబుధాళి పాళి యమృతపులప్పా !
ఒప్పులు నీకపితలు వె
న్నప్పాలకు సాటివచ్చు నౌభళి ! రుచులన్"

అని పొగడ్త గన్నవాడు. ఇతడు 90 యేండ్లకు పైగా జీవించినాడని ప్రసిద్ధి. ఇతనికి మూడో వివాహము తొంబ్బదియేండ్ల వయస్సులో జరిగినది. ఆస్థాన కవి యగుటచేతను, వయస్సులో పెద్దవాడగుటచేతను సోమప్పకవి అంతఃపురములోనికి యథేచ్ఛగా వెళ్లేవాడు. తన క్రొత్తభార్యను తీసికొని రాణీగారి వద్దకు వెళ్ళగా, రాణీగారు : తాతగారూ ! పెండ్లికూతురు పేరు చెప్పండి. అని అడిగినారు. పెండ్లికూతురు పేరు 'పాపమ్మ' అగుటచేత సోమప్ప శాస్త్రి, "పేరు చెబితే పాపమా" అని యుక్తిగా చెప్పినాడు. ఆ తరువాత రాణీగారు క్రొత్త పెండ్లికూతురుచేత వక్కాగ్రపుచెక్కలు గుండ చేయకుండా పెట్టి, తమలపాకులు చుట్టించి సోమప్పశాస్త్రి కిప్పించినారు. అప్పటికి పెండ్లి కొమారునికి పండ్లూడి పోయినవి. బోసినోటి వాడగుటచేత నాతడు నములలేక తటపటాయించుచుండగా రాణీగారు : "తాతగారూ ! నూరిప్పింతుమా" అని పరిహాసంతో అడిగినారు. తత్ క్షణమే సోమప్పశాస్త్రి "అమ్మా ! తమరు నూరిప్పిస్తే మిగత పదహారు, ఎవరిప్పిస్తారమ్మా ! "అని చమత్కారముగా జబాబిచ్చినాడట. రాణీగారును విద్యావతులగుటచేత జబాబునందలి చమత్కారము గ్రహించి బహుమతులొసగిరి. మొదటిదానికి నూరి + యిప్పించుట అని యర్థము. రెండవదానికి నూరు + యిప్పించుట - అనగా నూరురూపాయలిచ్చుట యనియర్థము.

రేకపల్లి - గోదావరీమండలమున భద్రాచలము తాలూకాలో నున్నది. దీని మొదటిపేరు ఱెక్కపల్లి. రావణుఁడు సీత నెత్తుకుని పోవుచుండగా జటాయువు అడ్డగింపగా నాతని ఱెక్కలను ఖండించినస్థలమని ప్రతీతి. ఱెక్కపల్లి క్రమముగా రేకపల్లి అయినది.

సేకరణ :- శ్రీ నిడదవోలు వేంకటరావు

# అపురూప సుందరి ఆత్మప్రబోధం

కూడా రహస్యంగా రాత్రిళ్లు జరగాలన్నారు. గుడికి రాయి కావాలన్నారు. తాము తవ్వే క్వారీనిండా రాయే అని తెలుసుకున్నారు. ఎన్ని గుళ్లైనా కట్ట వచ్చు ననుకొన్నారు. అందుచేత ఆ కూలీలు పగల్లా క్వారీలో పనికి కుదిరి, సాయంత్రంవరకు రాయిత్రవ్వి, లారీలమీద రేవులకు జేర్చి, ఆఖరు లారీమీద మాత్రం, కంట్రాక్టరుకు తెలియకుండా, కూలీలు డ్రైవరు లాలోచీఅయి, రోజూ సంజ పొద్దుకు కొంతకొంత రాయి ఈ రహస్య స్థలమున పేర్చడము కొంతకాలంనుంచి రివాజు అయింది. కూలీలున్న అక్కడే పిల్లాజెల్లాతో తమ నివాసాలు ఏర్పాటు గావించుకున్నారు.

లారీడ్రైవరు తనకేమీ అక్కర్లేదంటూనే చాటుచాటుగా బాటను తిరుగరావడంలో ఒకచోట దొంగసారా కలవాటుపడి, తన గుట్టు ఇతరులకు బయటపెట్టకుండా వెళ్ళి పోయేవాడు. ప్రజలది సహజంగా లారీ పోయేమార్గమేనని, ఆ చెట్లల్లో కూలీల యొక్క నివాసాలకే ఆ రాయి చేరుస్తూ వున్నారని ఒక ప్రతీతి బయలుదేరింది. మరి కూలీలున్న తమతమ కుటీరాలకు ముంగురు లెగరేసుకుంటూ త్వరగా చేరుకు తమ ఆలుబిడ్డల కానందం చేకూర్చవచ్చునని హెచ్చరిల్లుతూ వుండేవారు. ఒక్కొక్క కూలివాడొక్కొక్క కుటుంబం పెట్టుకొని ఉదరపోషణ గావించుకుంటూ వుండేవాడు.

ఇప్పుడు పైని చెప్పబడిన దొంగసారా అమ్మేచోటు, ఆ కూలీలు నివసించే కుటీరాలకు, ఈ రాజమార్గానికి మధ్యగా చెట్లల్లో వుంది. కొంచెం వంపుతిరిగితే కనిపిస్తూంది. కూలీలకు ఈ దొంగసారా వృత్తాంతము ఎంతమాత్రమున్నూ తెలియదు. తిన్నగా లారీ తమ కుటీరాలమధ్యకు చేరుకోవడంతోనే అదేదో వింత సరుకుగా రాయిని క్రిందకు విసరి, లారీ ఖాళీఅయిన వెంటనే తాము దిగిపోయి లారీని కూలీలు పంపేసేస్తారు. అదీ పరిపాటి. మళ్ళీ పరున్నది పాటుగా పరుండి వారు లేవడం అనేది తెల్లారినట్లే. క్వారీకంటూ నడచిపోతారు చద్దివణ్ణం తిని కొందరు, మూటకట్టుకొని కొందరు, ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ, - కొందఱు రాత్రి తమకు వచ్చిన కలల్నివు ఏకరు పెడుతూ, మఱికొందరు తామువిన్న కథలను పూసగ్రుచ్చినట్లు చెప్పేరు.

"మరిదేవుడు తెలిపేదాకా మనం వూరుకుంటే గుడికట్టినట్టే ?" అని ఒకడంటే, "తెలిసేదేవుడు నరబలి కోరి వెలిసేడు, ఊరికే వెలుస్తాడురా ?" అని ఒక్కొక్క రోజున ఉదయం వారిలోవారికి తర్కింపు జరిగేది. ఆ తర్కింపప్పుడు, పప్పుజారి వట్టు జారేవారు అందరూను. ఒక్కడూ ముందుకువచ్చేవాడు కాడు; తాను బలి అవుతానని అనేవాడు కాడు. పోనీ కట్టెయ్యవచ్చునని అనేవారుకారు తతిమ్మా వారు. ఎవ్వరికీ గోచరింపు కాదు—ఏలాంటి దేవుడు వెలిసేడో ఎవరికని తాము గుడి కట్టేరో, ఎందుకని కట్టేరో — అలా అని ఉద్యమాన్ని విరమించేవారు కారు, రాయి మొత్తం ఒక కొండఎత్తు అంత కనబడ్డంతోనే.— నరబలి అన్నది బహిరంగంగా జరిపారా ఎవరిని బలి యిస్తారు? అక్కడున్న వారందఱు కళ్లు తెఱచుకు, ఏ నిమేషమూ కావలివున్నవాళ్ళల్లే, ఒకళ్ళొకళ్లకు కవిపించేవారు. ఇక మఱి బాగా ఆలోచిస్తే ఈ నరబలి అన్నది దైవికంగా దావం

తటవి తమలో తమకే తెలియకుండగా జర గాలి

శ్రీమన్నారాయణ సింగు ఏ రాత్రి అయితే చీకట్లో సింహంలా నడుస్తూ వున్నాడో ఆ రాత్రి అప్పటికప్పుడే తిరుగ వచ్చేస్తూ వుంది ఉత్త లారీ. లారీ డ్రైవరు తాగవుండి లైట్లు ఆర్పేశాడో, అసలు ఆ లారీకి లైట్లే లేవో, అతి వేగంగా, వంకర టింకరలు పోతూ, ప్రతీ చెట్టూ భయపడేలా వచ్చేస్తూ వుంది. మరొక్క నిమిషం ఆలా కడచని వుంటే, శ్రీమన్నారాయణసింగుకు ముందుఱ లేడిలా పరుగెత్తే చిన్నపిల్ల ఆ లారీ క్రింద పడి హతమైపోవలసింది కాని చటుక్కున పిల్లను ప్రక్కకు త్రోసి శ్రీమన్నారాయణ సింగు ప్రమాదవశాత్ లారీ చక్రం క్రింద పడి తానే నలిగిపోయాడు. పిల్ల అక్కడ నిలబడలేదు. లారీ మరి కనబడలేదు. సమస్తం అయోమయాంధకారంగా వుండిపోయింది వొక క్షణం చక్రం క్రింద పడ్డ మానవుని ఊసురు ఎటు పోయినాయో చూచేందుకు చుక్కకూడా ఆ గడియప్పుడు కళ్లు మూసికొన్నదనవచ్చును "ఏనుకు" "మినుకు" మధ్యను అంతర ముండదూ? ఆ సమయాన్నే జరిగివుంటుంది ఆ స్వర్గారోహణం!


పిల్ల వెళ్ళిపెళ్ళడంలో తల్లితో "అమ్మా! ఎవరో నన్ను ప్రక్కకు త్రోసినట్లయింది ఈపొద్దు లేకుంటే లారీ క్రింద పడిపోయేదాన్ని" అని అంది. తల్లి "అమ్మా! నిన్నింత చీకటపడ్డాక పంపడం నాదే తప్పు! లారీ గానీ నిన్ను దూరంగా విసిరి వుంటుంది. నా అమ్మా! బతికావు! పది వేలు! పట్టుకొచ్చావా? కానీ పసుపూ, కానీ మిరప్పప్పూ?" అని అడిగింది. పొట్లాలు రెండూ అక్కడే పెట్టి "ఎందుకే ఇవి?" అని అడిగింది పిల్ల. తల్లి "ఎన్నడూ పోపు సామాను నిండుకోరాదు" అంది అంటూ "లారీకి దీపా లేవ్వటే?" అని అడిగింది "దీపాలు లేవు దిబ్బద్దాలు లేవు లారీ నడిపించేవాడు ప్రతిరాత్రి మనింటికి వచ్చేవాడే కదే? ఈపొద్దు రాకుండా పోయినాడేమే?" - "ఏమోనమ్మా! వాడేం పాపం తలపోసి ఆలా విఱ్ఱవీగిపోయినాడో! అయితే అది వాడి లారీయే అంటావా?"—

"ఆఁ అదే! కోమటక్క కొట్టునుండి ఆనే దీపంకాంతిలో నాకు తెలిసింది. ఆ లారీయేనే" అంది పిల్ల "ఏడిశావు! కోమటక్క కొట్టెక్కడ? యీ లారీ నీకు దసులయింది ఎక్కడ? ఆ దీపం దానిమీద కంటా అనడం ఏమిటి? బెదరినట్లున్నావు" అని పిల్లను దృష్టితీసి నిదురబుచ్చింది తల్లి.


కాని తల్లికి నిదురపడుతుందా? పిల్లను పట్టేసేపాకాని.

తనదగ్గరకు రోజూ వచ్చినట్టువచ్చి, ఆ రాత్రిపూట సారా పుచ్చుకోకుండా లారీ డ్రైవరు ఏ కారణంచేత వెళ్ళిపోయినాడో అనే జిజ్ఞాసలో పడుంది ఆమె.






* జీవితంలో నిరాశ! *
నరముల దౌర్బల్యంచేత కామేచ్ఛ. దాంపత్య సుఖంలేక నపుంసకత్వముచే జీవితంలో నిరాశ చెందిన వారికి నూతన దాంపత్య సుఖానందమిచ్చు అమోఘ వైపూత తైలము లామ్డా ఆయిల్. వృద్ధులున్నూ వాడవచ్చు వెల బుడ్డిరూ. 4/8. చంద్రా భాను అండ్ కో. 17. వీధి, మదరాసు-1




కుష్ఠు ★ బొల్లి
నగ్గైరా మేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

# అపురూప సుందరి ఆత్మప్రబోధం

ఆమెకు పుంటాయి ముప్ఫైఅయిదు ఏళ్లు. ఛాయలోనే సువాసన, సువాసనలోనే ఛాయ అన్నట్టు ఒళ్ళంతా ఏకమాదిరి వన్నె, వన్నెకుతగ్గ పొంకం! అసలు ఆమె ఎన్నడూ రైకే తొడగని మనిషి అనుకుంటాను. మరిన్ని చీరకట్టినా నడుందగ్గర నాభి నాభిలా కనిపించవలసిందే! చెప్పొస్తే వేదకాలపు స్త్రీ రత్నంలా ఒక ఉత్తరీయం, ఎగుబుజాన్ని వైచుకు, అవసరం వెంబడిని దిగువకుజారుస్తూ దాన్నే వోణీలా, దాన్నే పవిటలా కాపరుస్తూ, చెమటన్నది పోయనీయకుండా చేసికొంటూ పోసినా దానంతటదే ఎప్పటికప్పుడు చల్లటిగాలి కారిపోయేలా సంచరిస్తూ, స్వచ్ఛందం, అందం రెండూ ఒక్కుమ్మడి గుత్తకుచ్చుకుందా అన్నట్టు కానవచ్చేది చూచేవారికి. ఆమె పోసిన దొంగసారా తాగినవారు సోమరసం పుచ్చుకున్నంత ఆప్యాయంగానూ తీసుకు తీరవలసిందే! కూలివాండ్రు చెప్పుకునే నరబలిమాట ఆమె చెవిని అప్పుడప్పుడు వేస్తూ జాగ్రత్త అనేవాడు లారీ డ్రైవరు. "వాడే నాటిరాత్రి అంత దుర్వృత్తి తలపోసేడే?" అనే ఆలోచనలో పడింది. తనదగ్గరకు రాకుండా వాడా రాత్రి తిన్నగాపోవడం పదేపదే ఎంచి, "పిల్ల కుసింతలో తప్పుకోకపోతే చచ్చిపోవలసిందే గదా!" అని ఒకింత కుమిలి, కన్నీళ్ళు పిల్లపక్క తడిసేలా కార్చి ఎట్టకేలకు నిదురించింది.

* * *

తెల్లవారి కూలీలు తాము మరి పనిలోనికి వెళ్ళకుండగా, రాయిమీద రాయి రాయి మీద రాయి దారిలో అడ్డంగా చచ్చిపడి వున్న ఆ మనిషిమీద పడవేస్తూ, ఆ స్థలాన్ని కేవలం, మయ చమత్కారమా అని అనిపించేలా, ఒక కట్టడం లేవదీసి, పెద్ద గుడిలా కొందరికి, పెద్ద సమాధిలా కొందరికి కనబడే మోస్తరుగా చేసి హత్యను కమ్మిపరిచి వేశారు. మనిషి ఫలానా అని తెలిస్తేగా ఎవరైనా ఏరికోరి చేస్తేగా?- రిపోర్టు అనేది?- పోలీసు అనేది? – మరి లారీ మాత్రం ఆ పుంతకు రాలేదు, లారీ డ్రైవరున్నూ ఆదారి త్రొక్కలేదు.

దొంగసారా చేస్తూ ఆ చుట్టుపట్ల నివసిస్తూన్నదన్న అన్నులమిన్న మాత్రం మొదటి రాత్రివేళనే, పునాది నేలనుండి నెత్తురెగజిమ్మ, ఎఱ్ఱనిదుమ్ము రేగినట్టు కనిపెట్టింది. "ఏమిటా సిత్రం? గుడి కట్టడం ప్రారంభించినట్టులున్నారు చూచిరా పిల్లా!" అని పంపించింది తన కుమార్తెను. పిల్ల ఎప్పుడే పని పురమాయించినా లేడిపిల్లలా వెళ్ళి నెరవేర్చుకువచ్చే పిల్ల కాబట్టి, వెంటనే వెళ్ళి చూచి, తిరుగవచ్చి, "అమ్మా! నన్ను పక్కకు తోసి, చక్రంక్రింద నన్ను పడకుండా తాను పడ్డ ఆయనలాగుందే? కూలివాళ్ళచేత ఇంకా రాళ్ళదెబ్బలు తింటూ కదలకుండా మెదలకుండా, రాళ్ళక్రింద కప్పడిపోతూ వున్నాడు."—అంది. "అదేనే గుడి కట్టడం! అలాగే కడతారు! మనం కూడా వెళ్ళి ఒక రాయి వేస్తే మనంకూడా పుణ్యం కొంచెం సంపాదించినవాళ్ళం అవుతాము" అని తల్లి జవాబు చెప్పింది. "అతనివల్ల నేను రక్షింపబడ్డాను. అతనిమీదనా నేను రాయి విసిరేది?" అంది పిల్ల. "నిన్ను రక్షించింది లారీ డ్రైవరు గాని, దారే పొయ్యే మార్గస్థుడు కాడు. పాంథుడు నిన్నెల్లా రక్షిస్తాడు? అతడు తన దారి తాను తెలిసికోలేక మహాంధకారాన్న దేవునకు బలి అయినాడు," అంది తల్లి.

అంటూ తల్లీ పిల్లా యిద్దఱూ కూడా ఆ గుడి కట్టే స్థలానికి చేరుకున్నారు. గుడి సగానికి సగ మప్పుడే తయారయింది. తల్లి ఒక రాయి పనివాడికి అందిచ్చినది. పిల్ల అందివ్వలేకపోయింది. పిల్ల కళ్ళమ్మట బాష్పధార పడసాగింది. తల్లి ఆ వైపరీత్యం కనిపెట్టి పిల్ల నెత్తుకున్నదై కళ్లు తుడుస్తూ— "నీవు నాకు దక్కావు. నీవు లోకంలో నిల్చావు. ఇక నెవరుంటేం? ఎవరు పోతేం?" అని ఎవరూ వినకుండా ఓదారుస్తూ పిల్ల సమేతంగా వెళ్ళిపోయింది. "ఈ సంగతి కొట్టుకోమటక్కకన్నా చెప్పకూడదు సుమ్మీ" అని తన కూతురుతో నాటి తుదిమాటగా చెప్పి కూతురును హెచ్చరించింది.

అచిరకాలంలో ఒక దేవాలయం తయారైనది అంటే వింత కాదు. దానిచుట్టూ మహాపట్నం వెలిసిందీ అంటే లోకంలో ఏడు వింతలనూ మించిన ఎనిమిదో వింత అని అనకతప్పదు. గుడికి శ్రీమన్నారాయణాలయమని పేరుపెట్టారు. ఆ పేరప్పట్లో దాని కుంచబడింది దేవుళ్లందరిలోను శ్రీమన్నారాయణమూర్తి, ఘనతముడనే. ఉత్తరోత్తా మతేమైనా పాఠకులకు స్ఫురిస్తే రచయిత కారకుడు కానేరడు. గుడి ఎత్తునుండి దిగువ భాగమును నాలుగు వైపులా సోపానాలు ఏర్పాటుచేశారు. 'సోపానాలకు తిన్నగా నాలుగువైపులా బ్రహ్మాండ

మైన నాలుగు వీధులు నిర్మాణం గావించారు, సిమెంటుతో కొన్ని, తారుతో కొన్ని; టకటకా బండ్లు నడిచే మార్గాలు అవి. వీధుల కిరుప్రక్కలా సువర్ణకుడ్యాలు గల భవనాలు, ముత్యాల ముగ్గులు పెట్టబడ్డ వాకిండ్లు, పచ్చల తోరణాలుగల ద్వార బంధాలు, ఒక టేమిటి? చెప్పన్న రాజుల భాగ్యభోగ్యాలు ఆ నగరానివే అన్నట్టు విలసిల్లేయి. రచ్చలకు రచ్చలు, ఉద్యాన వనాల కుద్యానవనాలు, కేళీకూళులకు కేళీకూళులు, విద్యాలయాలకు విద్యాలయాలు, గరిడీస్థలాలకు గరిడీస్థలాలు, ఏవి ఎక్కడ వుండవలెనో అవి అక్కడవుంటూ, కామధేనువును కట్టురాటకు కట్టుకున్నట్టు, కల్పవృక్షమును పెఱటిచెట్టుగ పాతుకున్నట్టు, వుంది ఆ పట్టణం. ఏ తెల్లవారుజాము అప్పుడో ఒకటిరెండు గంటలమధ్య రస్తా నీరసంగా వుండేదేమో గాని మిగతా రోజల్లా ఆ పట్నపువీధుల్లో, బజారుల్లో నడిచే జనానికి మితం లేదు. సూర్యోదయం కాకుండానే శకటాల చప్పుడైతే? గుఱ్ఱపు స్వారులైతే? సన్యాసి వేషగాండ్లు కషాయ కండువాపింకెతో తంబుర మీటుకుంటూ, "వేస్తే బిచ్చం వేయకుంటే వేదాంతం' తేల్చుకుంటూంటే? - మరి కొంచెము పొద్దెక్కి ఏ రేవైనా దిగినా కూరగాయల నేతిమజ్జిగల బేరాలు, తూనిక విలాసాలు. ఇలా ప్రయోజవర్గము అప్రయోజవర్గము ఒక పట్నం అవుతుందీ అని చాటే పరిణామానికి ఆ పట్నం క్రమ క్రమంగా వచ్చింది. వైశాల్యంలో పెరిగి కూలివాళ్ల కుటీరాలవరకూ వ్యాపించిపోయి వాటి నొక కోటీశ్వరుల గృహాల్లా పరిగణింప జేసింది ఈ క్రొత్తపట్నం. మరిన్ని కోమటక్క కొట్టనొక "రెన్నుబెన్నట్టు" షాపులా మార్చేసింది. మరి మనం వేర్లోని వారల్లా చిన్నపిల్లా, ఆ పిల్ల తల్లీని. వాళ్లు కూడా సంఘంలో అర్హత అభివృద్ధి పొందగల్గారు. ధనమే సహజమైంది అనే సూత్రం ప్రబలించింది. తల్లి గుడికో బంగారు కలశం చేయించింది ఉదాహరణంగా! ప్రజలుకూడా ఆ పట్నమంత వృద్ధిలోకి రావడాని కాదేవుని కృపే అని నమ్మి నిత్యమూ శ్రీమన్నారాయణమూర్తిని పూజించేవారు.

* *

కొంతకాలము కడచిపోయింది. కడచిపోవడంలో అనేక మార్పులు కుటుంబాల్లోను దేశాల్లోనూ కూడా కలిగాయి. అయితే ఎప్పటికప్పుడే మీదికి నగుపుతెచ్చినట్టు, ధనికవర్గము, యువయువతీవర్గము, సంఘములో సమస్తమున్నూ చోట్లా విజృంభిస్తూనేవున్నాయి. ఎటొచ్చి ఆనాడు పుల్లయ్య అయితే ఈనాడు ఎల్లయ్య.

ఈలాంటి పరిస్థితుల్లో మన కథలో తొలుత చిన్నపిల్లగా నిరూపింపబడ్డ వ్యక్తి క్రమంగా ఎదిగి, ఏపుగాంచి, రూపం మోసి, తన్నెవరైనాసరే మగాడైనవాడు, ప్రేమించి తీరాలనేటంత యుదిలోకి వచ్చేసింది. తల్లి గతించింది. ఇల్లు పెద్దది. ఎంత ఎదిగినా ఎన్నిగదు లామె ఆక్రమించుకున్నా ఈ పిల్ల కింకా ఇల్లు, అంజనేయులుతోకలా మిగిలిపోతూ, ఒక విధమైన భయంగొల్పుతూవుండేది. మరిన్నీ పట్నంలో గుడివంకను చూచినప్పుడల్లా అదోమాదిరి దుఃఖము, ఆరాటము, తనలో తట్టుతూవచ్చేవి. లోపలి భావం ఎవరికీ చెప్పకూడదు అని తల్లి ఆజ్ఞ. ఆలాగ్గానే, తనలో వయస్సుబట్టి పుట్టే ఊహాల్తోపాటు, ఈ ఎటికనుబట్టి పుట్టే ఊహాలను కూడా ఉగ్గబట్టుకుంటూ,




# అపురూప సుందరి ఆత్మప్రబోధం

వచ్చి వచ్చి, ఒకనాడు ఏం చేసిందీ అంటే—

చక్కని చీర కట్టుకు, పిక్కటిల్లే రయిక తొడుక్కు, ఒక్కొక్క అంగే నేలకు లక్షుకరంగు అద్దేలా నడుచుకొంటూ కోమటక్క అంగడికి వెళ్ళింది.

అప్పటికప్పుడే కోమటక్క తల నెరిసింది. మోల వంగింది. బలము తగ్గింది. కనుబొమలమీదకు చేయి చాపెట్టుకు, చూపు ఆన్చుకుని, కోమటక్క మన చక్కనిచుక్కను పోల్చి, "పిల్లా! పేరేవరు?—ఎప్పుడో చూచినట్లున్నాను" అంది. పిల్ల "ఇదివఱలో నా పేరెఱుగవు. ఇప్పుడు చెప్తాను. జ్ఞాపకం వుంచుకో. అపురూపసుందరి. - మా అమ్మను బాగా ఎఱుగుదువేమో? ఈ మహాపట్నం ఏర్పాటు కానప్పుడు ఆ చెట్లల్లో సారా అమ్ముకునేది. ఆమె ఇప్పుడు లేదు. చనిపోయింది" అని కంట తడిపెట్టుకు తుడుచుకుంది.

"అవునమ్మా! మహాపట్నం అయ్యాక ఎవరున్నది ఎవరు పోయింది ఒకరి కొకరి కెరుకే లేదు. బొట్టెగా నున్నప్పుడు లాగుంది ఒకనాడొచ్చి కానీ పసుపు కానీ మినప్పప్పు పట్టుకెళ్ళావు" అంది కోమటక్క. "నీ కింకా జ్ఞాపకం వుందా? ఆ రోజులే మంచివి అనిపిస్తున్నాయి" అంది అపురూపసుందరి. "నీ కవి మంచి రోజు లేమిటి? నీకు మంచిరోజులు ఈపయి నుంచీ? పెళ్ళాడతావు, మొగుడొస్తాడు, పిల్లల్ని కంటావు! - నాకను - ఆరోజులే మంచివని." అంది కోమటక్క. "నీకు మాత్రం నేడు బాగులేదూ? పెద్దమేడ కట్టావు. పెర్మిట్లు సంపాదిస్తున్నావు. బారెన పొగాకు వర్తకం చేస్తున్నావు." అంది అపురూపసుందరి. "నిన్ను చూస్తే జ్ఞాపకం వస్తోవుంది పిల్లా! పిల్లా అనే పిలిచేను. తప్పేట్టుకు. ఆరోజున నీ వెనకాలే వెంటాడించిన మనిషి జ్ఞాపకం వున్నాడా. మళ్ళీ కానలేదు అతగాడు. తిరుగ ఈ దారిని వెళ్లినట్టు లేదు. ఏమయ్యాడో? ఆ రాత్రి అసలు వానికి మా అరుగు శయ్య కావలసింది." అంది కోమటక్క. అపురూపసుందరికి కళ్ళనీళ్ళు తిరిగాయి. "ఎందుకు అదంతా! అదంతా నా నోట ఎందుకు చెప్పిస్తావు? మా అమ్మ ఎవ్వరికీ చెప్పవద్దన్నది" అంది అపురూపసుందరి. "ఏమి? అందులో ఏమైనా లేకితనంవుందా? మీఅమ్మ వానికేమైనా బాకీవుందా?" అని అడిగింది కోమటక్క. "అబ్బే! మా అమ్మకే ఒకళ్ళు బాకీపడేరుగాని మా అమ్మ ఎవళ్లకు బాకీ పడలేదు, ఆమె బ్రతికినన్నాళ్ళు. ఏమో నేను బ్రతకటమే చాల్నని నన్ను మూర్కొని, ముద్దెట్టుకుని, ఆ తిగాడి వూపెత్తి నా తల తిప్పేసుకునేది. నీకింకా ఆ మనిషి గాపకం వున్నాడా?" అంది అపురూపసుందరి. "నా కంటికి చతుర్భుజుడిలా కనబడ్డాడు నీ కెలా తోచాడో?" అని ఆ అరవైయేళ్ళ కోమటక్క ఇరవైయేళ్ళ అపురూపసుందరితోటి ఏకవయస్సు ధాటీగా మాట్లాడింది. "ఎవరైతేం - అతడడుగుపెట్టిన వెంటనే ఆలయం ఏర్పాటు అయింది ఆ చోట" నంది కోమటక్క. "ఇటువంటి వెఱ్ఱినమ్మకాలతో బ్రతకడం నా కిష్టంలేదు" అంది అపురూపసుందరి.



"మరి ఎటువంటి నమ్మకాలు కావాలి?" అంది కోమటక్క. "నాకు ఎటువంటి నమ్మకాలు అవసరమో నీకు తెలిసికోవాలని వుంటే ఆ ఆలయం తవ్వి పారవేసి, అడుగునఉన్న ఆ మనిషిని తిరిగ లేవదీసి, పునర్జీవితుజేసి, ఇదంతా ఎప్పటి జానపద రూపంగా ప్రోగేటట్లు చేయాలి" అంది అపురూపసుందరి.

"పిల్లా! నీకింకా పెళ్ళికాలేదు కాబట్టి నీవీ జానపద వ్యామోహంలో పడియున్నావు. పెళ్ళి అయిందా, పట్నవాసమే కావాలంటావు." అంది కోమటక్క. "అందుకే నేను నా పెద్దయిల్లు అద్దెకిచ్చి, ఏ పల్లెటిపట్టుకైనా పోయియుండాలని అనుకొంటూ వున్నాను."-"ఎంత అద్దె?" -"నీకైతే నెలకు వంద." - "సరే!" - "ఏ గ్రామంలో కాపురం పెడతావు?" - "ఈ భరతఖండములో గ్రామమే దొరకదా?" -"దొరకదు. అన్నీ పట్నాలే" అంది వారి అన్యోన్య సంభాషణలో కడముక్కగా కోమటక్క. ఆశ్చర్యపోయింది అపురూపసుందరి.

* * *

అయినా అపురూపసుందరి బయలు దేరింది తా ననుకొన్న పల్లెటూరు, ఆ పల్లెటూరులో తనకు తగిన పెళ్ళికొడుకు లభించడా అని తలపోస్తూ. ఆమెయొక్క అది సిద్ధాంతంకూడా - స్త్రీలు పల్లెటూళ్ళను ప్రేమిస్తే, స్త్రీలవెనుక మగవాళ్ళున్నూ ఉండగలరు - అని. - ఈ పట్నవాస వ్యామోహమంతా స్త్రీలనుబట్టి వచ్చిందే నని.

ఈ బాహ్యసిద్ధాంతంకాక అపురూపసుందరిలో వేరే అంతరాత్మప్రేరేపణ కూడా జనపదసీమకేసి మళ్ళేది కద్దు అని పాఠకులకు నేను వేరేచెప్పక్కర్లేదు.

ఈ అంతరాత్మప్రేరణ రూపేణా ఆమెకు ప్రయాణంలో సాక్షాత్కరించింది ఒక అరుణోదయదృశ్యము. దానిముందు పఱపైన విశాలమైన ఎత్తైన భూభాగము. ఆ భూభాగము నొక నాగలి పెట్టి దున్నుతూ ఒకానొక యువకుడు సిలూటీ ఛాయను తనకంటె ఎత్తరిగా, తనకంటె బలిష్ఠంగా తన కీడుజోడుగా ఉన్నవాడు కనబడ్డాడు.

ఆమె ఆ దృశ్యంకేసి నడుచుకుంటూ నడుచుకుంటూ వెళ్ళి వెళ్లి అడిగింది ఆ యువకుణ్ణి "ఇది మీ భూమా? మీ యూరేది? నీకు పెళ్ళిఅయిందా?"అని. మొదటి రెండింటికీ అనుకూలములైన సమాధానాలు వచ్చినట్టుగా ఆమెకు తోచినాయి. ఏమని? "నేను దున్నేది భూమి కాదు అరుణోదయరాగము." అని, "ఎల్లలేని కదా అదే మా యూరు" అని. మూడవదానికి సమాధానము చెప్పేలోగా వారిరువురి మధ్య మరుదంకురములతోపాటు మరుశరములు చెలరేగి నిస్సంభాషణమే మేలనిపించింది.

"పట్నాని కంతుంది కాని జనపదసీమ కంతు లే"దంది అపురూపసుందరి. "అది నిత్యయౌవనంతో కూడుకున్న స్త్రీలా నా కగపిస్తోంది" అన్నాడు యువకుడు.

అప్పు డడిగింది అపురూపసుందరి "ఇదంతా మీ పితురార్జితమా?" అని. యువకు డన్నాడు "మా తండ్రిని నెమటలోనే నీ జనపదభూమిని కనుగొన్నాను. సాగుచేయుచున్నాను. అతగా డేమైనాడో? శ్రీమన్నారాయణసింగు! శ్రీమన్నారాయణసింగు అతడి పేరు" అని ఆకాశమువంక తెలిమాపులు చూశాడు.

అపురూపసుందరి తన పట్నమువందలి ఆలయస్వామి పేరు కూడా అదేనని చెప్పబోయూరుకుంది. నూతనంగా వివాహమై జనపదసీమను వారిద్దరు వివేకవంతులై సుఖమనుభవించుచున్నారు. కాని నేటికీ తనలోని రహస్యము అపురూపసుందరి తన భర్తకైనా వెలిబుచ్చలేదు.

ఈ కథ వ్రాయకుంటే అప్పటికీ ఇప్పటికీ అది అందరికీ రహస్యమైయుండేది. కథ వ్రాసి నేనే బయటపెట్టాను. శ్రీమన్నారాయణాలయం క్రింద నున్నది శ్రీమన్నారాయణసింగుయొక్క ఎముకలపోగే. తెలిసి ఎవరైనా ఆ పట్నంలో నివసింపగలరా? నివసింపలేరు. అపురూపసుందరిలా జనపదసీమ నే శాంతి సౌఖ్యాలను చూచుకొన వాంఛిస్తారు. ★

# నడిచేగోడను విరిచేయంత్రం

మావూరి రోడ్లు అసలే యిరుకు. దానికి తోడు మావూరి కాలేజిలో చదువుకొనే ఆడపిల్లలు ఎప్పుడూ అరడజను మందికి తక్కువ లేకుండా వీధుల వెంట తిరుగుతూ వుండేవారు. పోని అలా తిరగ దలుచుకొన్న వారు ఒక్కళ్ళ వెనక ఒకళ్ళుగా నడిచి పోతారా అంటే-అబ్బే, అదేం లేదు. ఆ అరడజను మందీ ఒకళ్ల చేతులు ఒకళ్లు పట్టుకొని కాళ్లు వచ్చిన గోడలా రోడ్డుమీద కదిలిపోతూ వుండేవారు.

నేను అసలే బద్ధకస్తుణ్ణి- ప్రతి రోజూ ఆఫీసు వేళ అయ్యాక కానీ యిల్లు విడిచి బయలుదేరలేక పోయేవాణ్ణి. ఆఫీసుకు అసలే లేటు అవుతున్నదని నేనునురుసులు గ్రక్కుకొంటూ వీధివెంట పరిగెత్తబోతే యీ అంగనలు అడ్డగోడలా అడ్డు తగిలేవారు. ఒక నెలరోజులపాటు వీళ్లతో నానా అవస్థలు పడి, చివరికి ఆ నెలలో జీతం రాగానే సెకండ్ హాండ్ సరుకుల షాపుకు పోయి కారు హారన్ ఒకటి కొనుక్కున్నాను. ప్రతి రోజూ వీధిలోకి పోయేటప్పుడు ఆ హారన్ చంకలో పెట్టుకు బయలుదేరి, ఆ ఆడపిల్లలు ఎక్కడ అడ్డం వచ్చినా సరిగ్గా వాళ్ల వెనకాలికి పోయి గబగబా హారన్ నొక్కేసేవాణ్ణి. దాంతో ఆ అన్నల మిన్నలు ఆకాశం విరిగి మీద పడినంత హడలిపోయి, తలా ఒకదిక్కూ పరిగెత్తేవారు. నాదారిని నేను ఆఫీసుకి టైముకి పోయేవాణ్ణి.